# నిద్ర మేల్కొను వేళైనది

# (5:14-18)

క్రైస్తవులుగా మనలో ఎక్కువ మంది మన వెలుగు ప్రకాశింప చేసే విషయంలో అలక్ష్యం చేస్తాం. మనం చీకటిలో నిద్రపోయినవారమైనట్టు ఉంటాం. సువార్త సందేశం యివ్వడానికిని, యేసు నామమున లోకంలోని ప్రజలకు సేవ చేయడానికిని మనకు ఎన్నో అవకాశాలున్నాయి. అయినప్పటికీ, మనం నిద్రలో నడుస్తున్నట్టున్నాం. మనం ఎవరిమైయున్నాము ఏమైయున్నాము అనేదాన్ని ప్రదర్శించడంలో ఎక్కువ ఎరిగినవారమై యున్నట్టు లేం. దేవుడు మనకు దయచేసిన పని విషయంలో ఎక్కువ అవసరత ఉన్నట్టు చూపించం.

ఉదాహరణకు, సువార్త ప్రకటనను గూర్చిన అవసరత మనకు ఎక్కడుంది? రాణువ నడకకు ప్రభువు మనకు ఆదేశాలు జారీచేశాడు: "కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి" (మత్తయి 28:19, 20ఎ). దీన్ని జరిగించాలనే తొందరకు మన వద్ద రుజువెక్కడుంది? మన నిద్రనుండి మనలను మేల్కొల్పగలిగేది ఏమి?

వారి భక్తి విషయంలో ఆది క్రైస్తవులు కునుకు వేస్తున్నప్పుడు, వారిని మేల్కొలిపిన దేమి? ఆత్మ సంబంధంగా వారు నిదురించారు. ఎఫెసీ. 5లో, పౌలు వారికి నిద్ర మేల్కొను పిలుపునిచ్చాడు:

> –నిద్రించుచున్న నీవు మేల్కొని మృతులలోనుండి లెమ్ము, క్రీస్తు నీమీద ప్రకాశించునని ఆయన చెప్పుచున్నాడు (14 వ.).

ఈ సందేశంతో నిద్రిస్తున్నవారిని పౌలు మేల్కొలుపుతున్నాడు:

> దినములు చెడ్డవి గనుక, మీరు సమయమును పోనియ్యక సద్వినియోగము చేసికొనుచు, అజ్ఞానులవలె కాక, జ్ఞానులవలె నడుచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి. ఇందు నిమిత్తము మీరు అవివేకులు కాక ప్రభువుయొక్క చిత్తమేమిటో గ్రహించుకొనుడి. మరియు మద్యముతో మత్తులైయుండకుడి, దానిలో దుర్వ్యాపారము కలదు; అయితే **ఆత్మ** పూర్ణులైయుండుడి (5:15-18).

పౌలు మాటలు మనకు కొన్ని ఆలోచనలను యిస్తున్నాయి.

## జ్ఞానాన్ని ఉపయోగించు

మేల్కొలిపే పౌలు పిలుపు జ్ఞానం కలిగియుండమంటుంది: "దినములు చెడ్డవి గనుక, మీరు సమయమును పోనియ్యక సద్వినియోగము చేసికొనుచు, అజ్ఞానులవలె కాక, జ్ఞానులవలె నడుచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి" (5:15, 16).

లోకపు చరిత్ర అంతటిని కలిపిన దానంతటి కంటె, ఈ శతాబ్దములో ప్రజలు ఎక్కువ విషయ పరిజ్ఞానాన్ని సంపాదించారు ఎక్కువ విషయాలను క్రొత్తగా కనుగొన్నారు. మనం సద్వినియోగం చేసికోగలవాటికంటెను ఎన్నో ఎక్కువ వాస్తవాలు వెలుగులోనికి వచ్చాయి. అయితే మన ప్రపంచానికి జ్ఞానం లోపించింది. జ్ఞానమనేది విషయాలను (వాస్తవాలను) ఎరగడం కాదు. జ్ఞానము విషయాలను ఎరగడం కంటే ఎంతో ఎక్కువైనది. జ్ఞానము అవలోకానికి సంబంధించింది – దేవుని కేంద్రంగా చేసుకున్న జీవిత విధానానికి అది సంబంధించింది.

సొలొమోను తన "మధ్య జీవితపు విపత్తు"లో గుండా వెళ్లాడు. అతడు తన వీపును దేవుని తట్టు త్రిప్పి ఆయన లేకుండా సంతోషాన్ని కనుగొనడానికి అతడు ప్రయత్నించాడు. అతనికి కోర్కెలున్నాయి, డబ్బుంది, సమయముంది, బలముంది, తన జీవితంలోనికి ఉల్లాసం పొర్లివచ్చేలా తాను తలంచిన ఏది చేయడానికైనా అతనికి అవకాశముంది. జ్ఞానిగా ఉండడానికి మారుగా సొలొమోను బుద్ధిహీనుడుగా ఉండగోరాడు. దేవుడు లేకుండ సంతోషం కొరకు అతడు చేసిన పరిశోధన అతన్ని గాలికై ప్రయాసపడినవానిగా, క్రుంగినవానిగా, విథ్యగా, దిగినవానిగా చేసింది. దేవుడు లేకుండ సంతృప్తిని కనుగొనడంలో సొలొమోను తన ప్రయత్నాల్లో విఫలుడైన సంగతి తెలిసికొనడానికి ప్రసంగి గ్రంథం మనకుంది.

పౌలు మాటలు సొలొమోను యొక్క అనుభవాన్ని మనకు జ్ఞాపకం చేస్తాయి. "అజ్ఞానులవలె కాక" అంటే, అజ్ఞానులవలె ఉండవద్దని పౌలు అంటాడు. అతడు యిప్పుడు ఉండియున్నట్టయితే,

> ఎక్కువ ధనాన్ని సంపాదించడంవలన సంతోషాన్ని కనుగొంటారని తలంచుదురా?
> అని పౌలు అడిగియుండేవాడే.
> అవివేకిగా ఉండకు.
> నీవు ఎంతగానో కోరిన ఆ యిల్లు కొనడంవలన సంతోషం అనుభవిస్తావని
> అనుకొంటున్నావా?
> అవివేకిగా ఉండకు.
> అందమైన ఆ యువతిని పెండ్లాడినంత మాత్రాన నీవు సంతోషం అనుభవిస్తావని
> తలంచుచున్నావా?
> అవివేకిగా ఉండకు.
> ఆ ఉద్యోగంలో చేరినంత మాత్రాన ఆనందిస్తాననుకుంటున్నావా?
> అవివేకిగా ఉండకు.
> త్రాగడం లేక డ్రగ్గు వేసికొనడంవలన సంతోషపడతాననుకొంటున్నావా?
> అవివేకిగా ఉండకు.
> అధికారమంతటిని త్రోసివేసి, నీ యిష్టానుసారంగా తిరిగితే సంతోషాన్ని
> కనుగొంటానని తలంచుతున్నావా?

అవివేకివైయుండకు.[1]

జీవితానికి ఒకే ఒక మార్గముంది, ప్రతి అవకాశాన్ని అత్యధికంగా ఉపయోగించుకోగల ఒకే ఒక మార్గముంది. దేవుడు లేకుండ మనం ఏది ప్రయత్నించినా, సంతృప్తిని కనుగొనలేం.

మేల్కొలుపు అనేది జ్ఞానంతో ఆరంభమౌతుంది.

## వివేకాన్ని వినియోగించు

మేల్కొనుట అనేది దేవుని చిత్తాన్ని గ్రహించడంతో కూడా సంబంధం కలిగియుంది. "ఇందు నిమిత్తము మీరు అవివేకులు కాక ప్రభువుయొక్క చిత్తమేమిటో గ్రహించుకొనుడి" (5:17). "దేవుని చిత్తాన్ని కనుగొని దాన్ని జరిగించడం కంటె జీవితంలో ప్రాముఖ్యమయ్యింది మరేదీ లేదని" జాన్ స్టాట్ వ్యాఖ్యానించాడు.[2]

క్రైస్తవుడు మేల్కొని దేవుని చిత్తం యొక్క ప్రాధాన్యతను గుర్తించే వేళయైనది. దేవుని చిత్తానికి దూరంగా ఉన్న లోకంలో ఉన్నామన్న సంగతిని మనం గ్రహించవలసియుంది. లోకము దేవునికి వ్యతిరేకంగా లేక విరోధంగా నిలిచియుంది. దేవుని చిత్తానికి అనుకూలంగా ఉండడం అది నిరాకరిస్తుంది.

దేవునికి వ్యతిరేకంగా పరుగెత్తుడనే సందేశాలు అనుదినం, అన్ని వయస్సులలోని క్రైస్తవులకు బాంబు ప్రేలుడులా వినిపిస్తున్నాయి. దేవుని చిత్తానికి వేరుగానున్న నాగరికత యొక్క ఒత్తిడి మన మనోభావాలను తాకుతుంది. మనలో కొందరం మేల్కొని, మన ఉల్లాస కార్యాలకు మూలం ఏదో ఆలోచింపవలసి ఉంటుంది. మనం వెళ్లే స్థలాలు, మనం చదివే పుస్తకాలు, మన సమయం గడిపే మార్గాలను గూర్చి ఆలోచింప మేల్కొన వలసి ఉంటుంది. మనం దేవుని చిత్తాన్ని జరిగించ మేల్కొనవలసి ఉంటుంది.

## శక్తిని వినియోగించు

ఆత్మ సంబంధంగా నిద్రించేవారిని మేల్కొల్పడానికి మూడవ తాళపు చెవి – శక్తి. సంఘానికి శక్తి ఒకే ఒక మూలంనుండి వస్తుంది. ఆ మూలం దేవుని పరిశుద్ధాత్మ. ఎఫెసీ. 5:18 యిలా అంటుంది: "మరియు మద్యముతో మత్తులైయుండకుడి, దానిలో దుర్వ్యాపారము కలదు; అయితే **ఆత్మ** పూర్ణులైయుండుడి."

ఒక వ్యక్తి త్రాగినప్పుడు, అతడు "సారాయి ప్రభావం క్రింద ఉన్నాడ"ని అంటాం. దాని ప్రభావం అతని వశపరచుకుంటుంది. త్రాగి మత్తుడైనవాడు, స్వస్థబుద్ధి కలిగియున్నప్పటికంటె, త్రాగినప్పుడు వేరుగా నడుస్తాడు, వేరుగా మాట్లాడతాడు, వేరుగా ఆలోచిస్తాడు, యితరులను వేరుగా భావిస్తాడు. అంటే, ఒకడు త్రాగి మత్తు డైయున్నప్పుడు, అతడు మరో వ్యక్తిలా ఉంటాడు.

క్రైస్తవులు వ్యత్యాసంగా ఉండ పౌలు పిలుపునిచ్చాడు – అది దేవునికి పరిశుద్ధాత్మ యొక్క ప్రభావంలో ఉండడానికి. దేవుని వాక్యం ద్వారా మన జీవితాలను నింపడానికి ఆత్మ చూస్తాడు. ఏదియెలాగున్నా, మన పాపాలు, మన కాఠిన్యం, మారుమనస్సు పొంద

నిరాకరించడం వంటివి ఆత్మ యొక్క శక్తినుండి మనలను దోపిడి చేస్తాయి. దేవునికి మన హృదయం తెరిచి, ఆయన వాక్యానికి మనం లోబడినట్టయితే, పరిశుద్ధాత్మ మనలను నింపుతాడు. ఆయన శక్తి మన జీవితాలలోనికి ప్రవహిస్తుంది.

ఆత్మతో మనం ఎలా నింపబడతాం, లేక మనం ఎలా ఆత్మపూర్ణులమై యుండగలం? మొదటిగా, నింపబడాలనే అపేక్ష ఉండాలి. తన శక్తి కొరకైన వాంఛ మనకు లేనట్టయితే, మన జీవితాలకు ఆత్మ శక్తిని ప్రసాదింపడు, లేక మనలను శక్తివంతులుగా చేయడు. మనం యిలా చదువుతాం:

> –ఎవడైనను దప్పిగొనిన యెడల నాయొద్దకు వచ్చి దప్పి తీర్చుకొనవలెను. నాయందు విశ్వాసముంచువాడెవడో లేఖనము చెప్పినట్టు వాని కడుపులోనుండి జీవ జలనదులు పారునని బిగ్గరగా చెప్పెను. తనయందు విశ్వాసముంచువారు పొందబోవు **ఆత్మ**ను గూర్చి ఆయన ఈ మాట చెప్పెను (యోహాను 7:37బి–39ఎ).

మన జీవితాల్లో ఆత్మయొక్క శక్తికొరకు మేల్కొల్పబడి, ప్రభువైన యేసు ప్రసాదించేదాని కొరకు తృష్ణగొంటూ – ఆయనవలె ఉండే అవకాశాన్ని ఉపయోగించుకొందాం. వాక్యం ద్వారా ప్రభువైన యేసువలె మనలను చేసేది ఆత్మ యొక్క ప్రత్యేకతయై ఉంది. మనం కోరినప్పుడు మాత్రమే ఆయన ఈ పని జరిగిస్తాడు.

రెండవది, దేవుని వాక్యాన్ని ఎరగడంవలన ఆత్మచే నింపబడే పిలుపును మనం లక్ష్యం చేయాలి. "క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి" (కొలస్సీ. 3:16). ఎఫెసీ. 5:18, ఆత్మ పూర్ణులైయుండుడి అని మనకు తెలుపుతుంది. ఆత్మయు, వాక్యమును కలిసి వెళ్లతాయి. ఆత్మ పూర్ణులై ఉండడానికి వాక్యాన్ని ఎరుగవలసి ఉంటుంది, మరియు వాక్యం మనలో నివసించాలి. ఆత్మ నింపబడిన జీవితాలు కలిగియుండడానికి దేవుని వాక్యం మన జీవితాలలో సజీవమైయుండాలి. ఆత్మయు వాక్యమును కలిసికట్టుగా పని చేస్తాయి.

మూడవది, ఆత్మచేత నింపబడాలంటే, యేసు యొక్క జీవిత విధానానికి మనం లోబరచుకోవాలి. ఆత్మతో నింపబడడానికి తాళపు చెవి "నా సమస్తము యేసుకు సమర్పింతు"నని మనం తరచుగా పాడే పాటలోని మాటలయందు కన్పిస్తుంది. గంటల లెక్కలో, నిమిషాల లెక్కలో ఆ మాటలు మన గురియై ఉండగా, ఆత్మ మన జీవితాలను నింపుతాడు. నిద్ర మత్తులో నడవడం మానివేస్తాం. మనం పూర్తిగా మేల్కొన్నవారమై ఆత్మతో నడుస్తాం, ఆయన శక్తియందు బలవంతులమైయుంటాం.

## ముగింపు

క్రైస్తవుడుగా నీవు నిద్రావస్తలో ఉన్నావా? జ్ఞానంవైపుకు, వివేకం లేక గ్రహింపువైపుకు మరియు ఆత్మ నింపుదలగల శక్తివైపుకు తిరుగు. పైనుండి వచ్చే జ్ఞానం ఉపయోగించుకునే గ్రహింపు కలిగియుండి, ప్రభువు చిత్తానికి లోబడియుండి, ఆత్మ నింపుదలనుండి వచ్చే శక్తిని వెదకి అంగీకరించే సమయమిది. తన సంఘం పూర్తిగా మేల్కొనాలని దేవుడు కోరుతున్నాడు.

నీవు క్రైస్తవుడవు కానట్టయితే, క్రీస్తు నీ కొరకు ఏమి చేశాడో నీవు దానికి మేల్కొనే సమయమిది. నీ గత జీవిత విషయమై మారుమనస్సుపొంది ఆయనవైపు తిరిగి, బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసికొనుము. క్రీస్తు వెలుగులోనికి ప్రకాశించేలా, బాప్తిస్మపు నీటినుండి పైకిలే.

---

సూచనలు

[1]Max Anders, *The Good Life: Living With Meaning in a "Never-Enough" World* (Dallas: Word Publishing, 1993), 147-48. [2]John R. W. Stott, *The Message of Ephesians: God's New Society*, The Bible Speaks Today, gen. ed. John R. W. Stott (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1979), 203.